క్లుప్తంగా

ప్రీమియం లిక్విడ్జ్ రెస్టారెంట్ ప్రారంభం



రెస్టారెంట్ ప్రారంభిస్తున్న బయ్యారెడ్డి

హిందూపురం అర్బన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ప్రీమియం లిక్విడ్జ్ బార్ అండ్ రెస్టారెంట్‌ను యజమాని బయ్యారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో శాకాహార, మాంసాహార వంటలను అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో హోండా షోరూం యజమాని నారాయణరెడ్డి, భాస్కరరెడ్డి, జితేంద్ర, పద్మనాభరెడ్డి, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకుడికి సన్మానం



అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు రాజారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం: హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడిగా పలివేడు రాజారెడ్డి (పృథ్వీ) ఎన్నికైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆయన హిందూపురం పట్టణానికి విచ్చేయడంతో బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, రామచంద్ర, మల్లికార్జునగౌడ్, అయుబ్, ముస్తక్, నాగరాజు, కింగ్ సి షఫీ, గుడ్డం దాదు, చంద్ర, ఆర్‌కే ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా రహదారి పనులు



రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

పెనుకొండ రూరల్: నగర పంచాయతీ పరిధిలోని కుంభకర్ణ ప్రాజెక్టు సమీపం నుంచి తిమ్మాపురం రైల్వే బ్రిడ్జి వరకూ నిర్మిస్తున్న రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దాదాపుగా 3 కిలో మీటర్ల మేర రూ.4 కోట్లు వెచ్చించి పనులు చేపట్టినట్లు రహదారులు, భవనాలశాఖ డీఈ నాగరాజు తెలిపారు. పనులు వేగంగా జరుగుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీశైలంకు పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న మాలధారులు

సోమందేపల్లి: మండలానికి చెందిన ముగ్గురు శివమాలధారులు ఇరుముడితో బుధవారం పాదయాత్రగా శ్రీశైలంకు బయలుదేరారు. 437 కి.మీ మేర పాదయాత్ర కొనసాగుతుందని శివమాలధారులు తెలిపారు. ఏడు రోజుల్లో శ్రీశైలంకు చేరుకోనున్నట్లు వారు పేర్కొన్నారు.

8న లేపాక్షికి రానున్న బుల్లితెర నటీనటులు

లేపాక్షి: శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మార్చి 8న లేపాక్షి వీరభద్రస్వామి ఆలయానికి బుల్లితెర నటులు లేపాక్షికి వస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందం తెలిపారు. ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పలువురు గాయకులు, నటీనటులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

హెచ్ఐవీపై అవగాహన

హిందూపురం టౌన్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వెంకటేష్ కళాజాత బృందం వీధి నాటకం ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై బుధవారం పట్టణంలోని వైఎస్సార్ పరిగి బస్టాండ్‌లో అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? తదితర అంశాలను వివరించారు. పీఓ చైతన్య , ఓఆర్‌డబ్ల్యూస్ భారతి, ముంతాజ్, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

గుడిబండ: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కెనరా బ్యాంక్ మేనేజర్ లోక్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్ విద్యార్థులకు బ్యాంకింగ్ అవసరాలు, డిజిటల్ బ్యాంకింగ్ అవసరాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తర్వాత విజేతలకు బహుమతులు అందజేశారు.

పింఛన్.. భరోసా పెంచెన్ !



ఈమె పేరు రెహానా.. గోళ్లాపురం గ్రామం. భర్త బాబుసాబ్‌తో కలసి సంతోషంగా జీవనం సాగించేవారు. అయితే కరోనా సమయంలో దంపతులు ఇద్దరికీ కరోనా సోకింది. దీంతో రెహానా మానసిక స్థితి దెబ్బతింది. అదే తరుణంలో ఆమె భర్త చనిపోయారు. నా అన్న వారు లేకపోతే గ్రామ వలంటీర్ అన్నీ తానై అప్పట్లో ఆస్పత్రిలో చూపించారు. వితంతు పింఛన్ మంజూరు చేయించారు. ఇప్పుడు ప్రతి నెలా అందే రూ.3000 పింఛనే ఆమెకు ఆదరవుగా మారింది. అన్నలా ప్రతినెలా జగనన్న పింఛన్ రూపంలో సాయం చేస్తున్నారని, మళ్లీ జగనన్నే సీఎం కావాలని రెహానా అంటున్నారు.

- సామాజిక పింఛన్ల పంపిణీతో అభాగ్యులకు అండగా సీఎం జగన్
- ప్రతినెలా 1వ తేదీనే ఠంచన్‌గా పింఛన్
- ఇచ్చిన మాట ప్రకారమే రూ.3 వేలు అందిస్తున్న వైనం
- పెద్దకొడుకులా ఆదుకుంటున్నారని లబ్ధిదారుల హర్షం

హిందూపురం అర్బన్: ఏ ఆసరా లేని వారికి తానున్నానంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పింఛన్లను అందిస్తున్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి నెలా ఠంచన్‌గా 1వ తేదీనే వలంటీర్ల ద్వారా పింఛన్ అందిస్తున్నారు. సీఎం జగన్ హామీ మేరకు రూ.2,500 నుంచి రూ.3 వేలకు పెంచారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో..

గత టీడీపీ హయాంలో ఇచ్చే రూ.200 పింఛన్ కోసం ఆయా పంచాయతీలు, మండల కేంద్రాల్లో వారం రోజులు తిరిగితే గాని పింఛన్ అందేది కాదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగులు ఎవరైనా సరే పంచాయతీ కార్యాలయాల వద్ద ఇచ్చే పింఛన్ కోసం ఉదయం నుంచి రాత్రి వరకూ వేచి చూడాల్సి వచ్చేదని చెబుతున్నారు.

నేడు వైఎస్సార్ ప్రభుత్వంలో..

సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా తెల్లారక ముందే లబ్ధిదారులకు పింఛన్ అందుతోంది. వృద్ధాప్య, చేనేత, వితంతు, ఒంటరి మహిళ, సంప్రదాయ చర్మకారులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ప్రభుత్వం పింఛన్ మంజూరు చేస్తోంది. 1వ తేదీనే పింఛన్ అందుతుండటంతో ఆయా కుటుంబాలు సంతోషంగా జీవిస్తున్నాయి.



నాగమ్మకు వితంతు పింఛను అందిస్తున్న వలంటీర్ తిమ్మరాజు

హిందూపురం నియోజకవర్గంలో ఇలా..

మండలం	పింఛను దారులు	మొత్తము (రూ.కోట్లలో)
చిలమత్తూరు	7,724	2.31
హిందూపురం రూరల్	7,873	2.36
హిందూపురం అర్బన్	13,675	4.10
లేపాక్షి	6,982	2.09
మొత్తం	36,254	రూ.12.86 కోట్లు

పింఛనే ఆధారం



నేను నా భార్య ఇద్దరం వృద్ధాప్యంలో ఉన్నాము. ప్రతి నెలా 1వ తేదీ వచ్చే ఫించనే మా కుటుంబానికి ఆధారం. గతంలో రూ.2,500, తరువాత రూ.2,750, ఇప్పుడు రూ.3,000 ఇస్తున్నారు. ఒక్కరోజు ఆలస్యం లేకుండా ఠంచనుగా పింఛన్ ఇస్తున్నారు. మాలాంటోళ్లకు ఇంతకంటే ఏం కావాలి?

– చిన్నఆదిమూర్తి, చిలమత్తూరు

గడ్డి వామి దగ్ధం

పరిగి: మండలంలోని సంగమేశ్వరంపల్లిలో బుధవారం ప్రమాదవశాత్తూ ఐదు గడ్డి వాములు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పే యత్నం చేశారు. అయితే అప్పటికే గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి. నష్టం జరగడంతో బాధితులు అడివన్నగారి లక్ష్మన్న, సురేష్, లక్ష్మన్న, సుబ్రహ్మణ్యం తదితరులు ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

పెనుకొండ: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ అత్యవసర సమావేశం సజావుగా సాగింది. సమావేశంలో కౌన్సిలర్‌లు రఘునాథరెడ్డి, రామాంజినేయులు, సుధాకరరెడ్డి, తయూబ్, షహనాబీ, సద్దాం తదితరులు మాట్లాడుతూ పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని, అలాగే పట్టణంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. పట్టణంలోని ఊరువాకిలి ప్రధాన రహదారిలో ఉన్న ఖాళీ ప్రదేశంలో పూల మార్కెట్ ఏర్పాటు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. చెత్త తరలింపునకు ప్రభుత్వం 7 ఆటోలను మంజూరు చేసిందన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ బోయ సునీల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే జగనన్న ధ్యేయం



నారనాగేపల్లిలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

- మంత్రి ఉషశ్రీచరణ్

రొద్దం: రాష్ట్రంలో పేదరిక నిర్మూల కోసం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ అన్నారు. బుధవారం మండలంలోని బొక్సంపల్లి, కోగిర, కంబాలపల్లి, బూచెర్ల, నారనాగేపల్లి, ఎం కొత్తపల్లి, తాడింగిపల్లి గ్రామ పంచాయతీల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ బూత్ లెవెల్ నుంచి ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికి జగనన్న ఎంతో కష్టపడుతున్నట్లు తెలిపారు. కరోన కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు ఆగలేదన్నారు. కుల,మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగనన్నేనన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం తెచ్చారన్నారు. ప్రభుత్వంపై ఎల్లో మీడియా, టీడీపీ నేతలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పెనుకొండ కోటపై మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎరగవేసేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యకర్తలకు ఏకష్టం వచ్చినా అండగా ఉంటామని చెప్పారు. టీడీపీ నేతల మాయమాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, మార్కుట్‌యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ పద్మావతి, స్వచ్ఛాంధ్రం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, బొక్సంపల్లి సర్పంచ్ గుర్రం నాగరత్నమ్మ, కోగిర సర్పంచ్ రామాదేవి, కంబాలపల్లి ఎంపీటీసీ రమేష్, బూచెర్ల సర్పంచ్ సోమిరెడ్డి, కొత్తపల్లి ఎంపీటీసీ విరేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, సచివాలయాల కన్వీనర్ చిలకల రవి, తురకలాపట్నం ఎంపీటీసీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ డే

హిందూపురం: టైలర్లను గుర్తించి కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ఆర్థిక సహకారం మరువలేమని టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డైమండ్ జబీవుల్లా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ముక్కిడిపేటలో ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో స్థానిక టైలర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: పట్టణంలోని వినాయక దేవాలయంలో బుధవారం టైలర్స్ డేను టైలర్ల ఘనంగా జరుపుకున్నారు. తొలుత కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో టైలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: పట్టణంలోని నానెప్పనగర్‌లో లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఉదయ్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోజ్ మింటూ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో దాదాపు 2,500ల మాస్కులు కుట్టి వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసేవారికి, స్వచ్ఛంద సంస్థలకు, ప్రజలకు అందజేసిన టైలర్లు గంగాధర్, మూర్తి, నాగరాజ్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లేపాక్షి వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, శ్రీరాములు, శ్యామ్ బాబు, వెంకటేష్, చందన్, బీజేపీ దళిత మోర్చ నాయకులు ఉదయ్, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి, రిటైర్డ్ హౌసింగ్ ఏఈ సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



అమరాపురంలో టైలర్స్ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం



హిందూపురం: టైలర్లను సత్కరిస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించండి



కమిషనర్‌తో సమావేశమైన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు

మడకశిర: పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రంగస్వామిని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప కోరారు. బుధవారం ఆయన పట్టణ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ రంగస్వామితో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, ఇతర వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు కలిశారు. పట్టణంలో నడిరోడ్డుపైనే విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయన్నారు. వెంటనే వాటిని తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. అలాగే పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. వీధి దీపాలు సక్రమంగా వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుద్యంపై కూడా చొరవ తీసుకోవాలని కోరారు. అన్ని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని ఈరలక్కప్ప తెలిపారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి



కదిరేపల్లి పీహెచ్‌సీని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి

మడకశిరరూరల్: మడకశిర నియోజకవర్గంలోని తొమ్మిది ఆరోగ్య కేంద్రాల పరిధిలోని మార్చి 3వ తేది నుంచి జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి కోరారు. బుధవారం సాయంత్రం కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం పై డాక్టర్లు, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బందితో పల్స్ పోలియో పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీల వారిగా వైద్య సేవల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాడు-నేడు ద్వారా రూపురేఖలు మార్చి సర్వసుందరంగా తీర్చిదిద్దిన కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.

రేడియో రికార్డింగ్

అగళి: మండలంలోని అగళి, పీ బ్యాడేగెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్ ఇండియా రేడియో ఆకాశవాణి అనంతపురం ఆధ్వర్యంలో విద్యార్థులచే బాల గేయాలు ఉపన్యాసాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు హెచ్‌ఎంలు వరదరాజులు, జీ.యోగేశ్వరుడు తెలిపారు. ముఖ్యంగా బాలవాణి కార్యక్రమాన్ని రికార్డింగ్ చేయడం జరిగిందన్నారు. మార్చి 17న సాయంత్రం 5.30 గంటలకు ఈ ప్రసారాన్ని అందరూ వినవచ్చన్నారు.



పీ బ్యాడేగెర పాఠశాల విద్యార్థులతో రేడియో రికార్డింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీతోనే పేదల అభ్యున్నతి



'ఆత్మీయ పలకరింపు'లో పాల్గొన్న చరణ్‌రెడ్డి

గోరంట్ల: పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం సీఎం జగన్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని, మరింత మంచి జరగాలంటే జగన్‌ను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. బుధవారం గోరంట్ల పట్టణంలోని రాజీవ్‌కాలనీ, షిర్డిసాయికాలనీ, వనప్ప కాలనీ, బూడిదదిన్నె ప్రాంతాల్లో సర్పంచ్ సరోజబాయి నేతృత్వంలో పార్టీ శ్రేణులతో కలసి చరణ్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు.

వార్డు సచివాలయాల తనిఖీ

మడకశిర: పట్టణంలోని పలు వార్డు సచివాలయాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ రంగస్వామి తనిఖీ చేశారు.ఎస్సీ కాలనీ, పెనుకొండ రోడ్డు, కోటవీధి సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆయన పరిశీలించారు.

మృతుల కుటుంబాలకు పరిహారం

పావగడ: స్థానిక తాలూకా ప్రభుత్వ ఆస్పత్రిలో వివిధ కారణాలతో ఈ నెల 22న మృతి చెందిన అనిత, అంజలి, నరసమ్మ కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ యోజన కింద ఒక్కొక్క కుటుంబానికి రూ. 4 లక్షలు చొప్పున ఆర్థిక పరిహారం ఇవ్వనున్నట్లు తుమకూరు డీహెచ్ఓ మంజునాథ్ తెలిపారు. ఘటనకు సంబంధించి రాష్ట్రస్థాయి తనిఖీ అధికారులు చేపట్టే తనిఖీలో నిజానిజాలు బయట పడతాయన్నారు.

టీఏపీసీఎంఎస్ అధ్యక్షుడిగా శివప్రసాద్

పావగడ: స్థానిక టీఏపీసీఎంఎస్ (తాలూకా వ్యవసాయోత్పన్న మార్కెట్ సహకార సంఘం) నూతన అధ్యక్షుడిగా మంగళవాడ శివప్రసాద్, ఉపాధ్యక్షుడిగా ఉప్పారహళ్లి పీకే నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ తాళే మరద హళ్లి నరసింహయ్య, రూరల్ కాంగ్రెస్ అధ్యక్షుడు విరుపసముద్రం రామాంజినప్ప, ఏపీఎంసీ మాజీ అధ్యక్షుడు డి మంజునాథ్, పిఎల్‌డి బ్యాంకు మాజీ అధ్యక్షుడు గోపి తదితరులు వారికి అభినందనలు తెలిపారు.





పెనుకొండలో నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



గుడిబండ: నమూనాలను వీక్షిస్తున్న ఎంఈఓ-1 గంగన్న



హిందూపురం: నమూనాలను తిలకిస్తున్న తిరుపతి సీఐడీ విభాగం డీఎస్పీ వేణుగోపాల్

చిట్టి బుర్రలు.. గట్టి ఆలోచనలు

సాక్షిబృందం: చదువుతోనే శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందుతుందని వక్తలు పేర్కొన్నారు. సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని నేషనల్ సైన్స్ డే బుధవారం హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన శాస్త్ర నమూనాలు అందరినీ ఆకర్షించాయి. వక్తలు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ విజ్ఞాన సామ్రాజ్యాన్ని ప్రపంచానికి తెలియజేశారని, సైన్స్ రంగంలో ఆయన సేవలు అమోఘమన్నారు. చిన్నతనం నుండే విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టి, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.